క్యాథరిన్
థెస్రాకు
బంపర్
ఆఫర్

మిగతాది 8లో

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 141 | బుధవారం మే 07 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఇదండీ..కబురు..




టూరా.. పాదా..!
ప్రెస్‌మీట్ ఉంది పోతున్నా..

# రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.



# ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
తెలంగాణ ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. రేపు(మే7వ తేదీ, బుధవారం) ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఈ మేరకు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ.. తమ సమ్మెను వాయిదా

2లో

# సోలార్ విద్యుత్ మాకు కుదించకండి.. కేంద్రమంత్రితో భట్టి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిశారు.
- పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణతో కుదుర్చుకున్న 4,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి.
- తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్రోత్సాహానికి ప్రత్యేక దృష్టి సారించిందని భట్టి తెలిపారు.
- రైతుల కోసం పెద్ద ఎత్తున సోలార్ పంపుల ఏర్పాటుకు రాష్ట్రం సంకల్పించినట్లు వివరించారు.
- కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన నూతన పాలసీ కారణంగా ఒప్పందాన్ని 1,000 మెగావాట్లకు కుదించిన సమాచారం ఉందని చెప్పారు.
- ఇప్పటికే కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారమే పూర్తి 4,000 మెగావాట్లు కేటాయించాలన్న డిమాండ్.



**కబురు న్యూస్,ఢిల్లీ మే 06:**
పీఎం కుసుమ్ పథకం కింద తెలంగాణతో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో కేంద్రమంత్రితో ప్రహ్లాద్ జోషితో భేటీ అయ్యారు.ఈ బేటీలో ప్రధానంగా సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను భట్టి విక్రమార్క కేంద్రమంత్రికి వివరించారు.అందుకే సోలార్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహకరించాలని, గతంలో కుదుర్చుకున్న 4వేల మెగావాట్ల విద్యుత్ ఒప్పందాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఇరువురి సమావేశం అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 'సోలార్ పవర్ విషయంలో కేంద్రం నూతన పాలసీ తీసుకువచ్చాక తెలంగాణ ప్రత్యేక దృష్టి సారించింది. 4 వేల మెగావాట్లతో సోలార్ పవర్‌లో భాగంగా రైతులకు పెద్ద ఎత్తున సోలార్ పంపులు పెట్టించాలని రాష్ట్రం నిర్ణయించింది. అయితే, కేంద్రం.. ముందస్తుగా తెలంగాణతో కుదర్చుకున్న 4వేల మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను వెయ్యి మెగావాట్ల కుదించినట్లు సమాచారం అందింది. సోలార్ విద్యుత్‌ను కుదించొద్దని..గతంలో కుదర్చుకున్న ఒప్పందం ప్రకారం తెలంగాణకు సోలార్ విద్యుత్ కేటాయింపులు జరిగేలా చూడాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

2లో..

# రేవంత్ వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం: కేటీఆర్



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
ఉద్యోగ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. సీఎం వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు."భారాస పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం.. భరిస్తాం. తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సీఎం మాట్లాడితే సహించేది లేదు. రేవంత్‌రెడ్డి అత్యంత అసమర్థ, దక్షతలేని సీఎం అని నిన్నటి వ్యాఖ్యలతో తేలిపోయింది. దిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలయ్యాయి. పరిపాలన చేతగాదని.. సీఎం రేవంత్‌రెడ్డి కాడి కిందపడేశారు" అని కేటీఆర్ విమర్శించారు.

# ' కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్‌కు ముప్పుగా మారింది'

- బీఆర్ఎస్ నేత కేటీఆర్ అనవసర వ్యాఖ్యలతో తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని సీతక్క విమర్శ.
- కేసీఆర్ ప్రభుత్వం కొన్ని వర్గాలకే మేలు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందని ఆరోపణ.
- కేసీఆర్ పాలన వల్ల నెలకు 6,000 కోట్లు అప్పుల చెల్లింపులకు వెళ్తున్నాయని తెలిపారు.
- కేసీఆర్‌కి నిజమైన నాయకత్వ సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి నిరూపించుకోవాలని సవాలు.



**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ఈరోజు(మంగళవాళం) బేగంపేట్ లో మీడియాతో మాట్లాడిన సీతక్క.. గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పులు కుప్పుగా మార్చిందని మండిపడ్డారు.

మిగతాది 2లో




2లో..


# ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు -ఎంపీ ఈటల

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు.

# ఆ మాటలు సీఎం ఆవేదనగా భావించాలి : మంత్రి శ్రీధర్‌బాబు




**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
ఉద్యోగ సంఘాల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడిన అంశంపై విమర్శలు రావడంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. తమ ముఖ్యమంత్రి ముక్కుసూటిగా మాట్లాడారని, ఆయన మాటల్ని ఆవేదనగానే భావించాలని చెప్పారు. మీడియాతో మంత్రి శ్రీధర్‌బాబు వివిధ అంశాలపై మాట్లాడారు."భాజపా నాయకులు పదవి దిగిపోవాలని అంటున్నారు. పహల్గాం ఘటనకు బాధ్యత వహించి భాజపా నేతలే పదవి నుంచి తప్పుకోవాలి. ఉద్యోగుల డిమాండ్లు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం. హామీలు ఇచ్చేప్పుడే అన్ని అంచనాలు వేసుకొని ఇచ్చాం. ఐఏఎస్ అధికారణి స్మితా సబర్వాల్ విషయంలో కక్ష సాధింపు లేదు. అధికారులు కొన్ని నియమ నిబంధనలు అనుసరించాల్సిందే. అందాల పోటీలకు, ఉద్యోగ సమస్యలకు లింక్ పెట్టొద్దు. రాష్ట్ర ప్రతిష్ఠతను ప్రపంచస్థాయిలో పెంచేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నాం" అని అన్నారు.



2లో

# '12 ఏళ్ల పాటు న్యాయం కోసం పోరాడాను'

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
12 ఏళ్ల పాటు న్యాయం కోసం పోరాడానన్నారు ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఓబులాపురం మైనింగ్ కేసులో న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్ (ఓఎంసీ) కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు ఏడుగురికి శిక్ష ఖరారు చేసింది. ఇద్దరికి శిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఐఏఎస్ కృపానందంలకు కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది.




# గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు.. 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

హైడ్రా మరోసారి కొరడా ఝుళిపించింది. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలను తొలగించింది. మంగళవారం (మే 6) ఉదయం గచ్చిబౌలి ప్రాంతంలో ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు.. సాయంత్రం గాజులరామారంలో అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు.

2లో..

# పోటీపడ్డ 138 దేశాలు.. CP సీవీ ఆనంద్‌కే అవార్డు



2లో

**కబురు న్యూస్,హైదరాబాద్,మే 06:**
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ పోలీస్ విభాగాల్ని వెనక్కి నెట్టి మరీ అంతర్జాతీయ అవార్డు దక్కించుకున్నారు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్. డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించిన సీవీ ఆనంద్.. ఎక్స్‌లెన్స్ ఇన్ యాంటీ నార్కోటిక్స్ అంతర్జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. దుబాయ్ జరుగుతున్న అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్ లో భాగంగా ఈ అవార్డుకు సీవీ ఆనంద్ ఎంపికయ్యారు.ఈ అవార్డు కోసం 138 దేశాలు పోటీపడగా, సీవీ ఆనంద్ కే ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును మే 15వ తేదీ న దుబాయ్ లో సీపీ సీవీ ఆనంద్ అందుకోనున్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ఈడీ, ఎన్ సీఆర్బీ, డీఆర్ఐ, ఎక్స్ సైజ్, ఆర్ఆర్ఓ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాలతో సమన్వయం చేస్తున్న చర్యలను సీపీ సీవీ ఆనంద్ ఆన్ లైన్ వేదికగా వివరించారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# సంపాదకీయం

## మితవాదానికి మరో ఓటమి



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గమనించుకుంటున్నారో లేదో గానీ ప్రపంచంలో ఎక్కడ ఎన్ని కలు జరిగినా ఆయన చర్చనీయాంశం అవుతున్నారు. గెలుపోటముల్ని ప్రభావితం చేస్తున్నారు. ఇటీవల కెనడా ఎన్నికల్లో ట్రంప్ పట్ల మెతకగా వ్యవహరించిన కన్సర్వేటివ్‌లు ఓటమిపాలై, ఊహించని రీతిలో అధికార లిబరల్ పార్టీ గెలుపొందింది. ఇప్పుడు ఆస్ట్రేలియాలోనూ అదే జరిగింది. అచ్చం ట్రంప్ విధానాలనే అనుకరిస్తూ ఆస్ట్రేలియా ఎన్నికల్లో తిరుగులేని గెలుపు సాధించాలనుకున్న విపక్ష కన్సర్వేటివ్ పార్టీ అపజయాన్ని మూటకట్టుకోవటమే కాదు... ఆ పార్టీ గెలిస్తే ప్రధాని అవుతారనుకున్న నాయకుడు పీటర్ డటన్ సైతం ఓటమి పాలయ్యారు.2004 తర్వాత వరసగా రెండోసారి కూడా అధికారం నిలబెట్టుకున్న పార్టీగా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ చరిత్ర సృష్టించింది. ఇక సింగపూర్‌లో ఎప్పటిలా పద్నాలుగోసారి సైతం అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) తిరిగి అధికారంలోకి రావటం వింతేమీ కాదుగానీ... ఆ పార్టీ నేత, ప్రధాని లారెన్స్ వాంగ్ ప్రచారసభల్లో ట్రంప్‌పై రణభేరి మోగించారు. అమెరికా విధించిన సుంకా లకు ప్రతీకార సుంకాలుంటాయని ప్రకటించారు. అసలు అమెరికాకు సింగపూర్ నుంచి ఎగుమతులు చేసేదే లేదని స్పష్టం చేశారు.97 స్థానాలున్న సభలో ఆ పార్టీ 87 స్థానాలు గెల్చుకోవటం గతంలో కూడా జరిగినా ఈసారి వోటు శాతాన్ని సైతం 66.57కి పెంచుకుని చరిత్ర సృష్టించింది. ఇక రుమేనియాలో మాత్రం ట్రంప్‌ను తలకెత్తుకున్న తీవ్ర మితవాదపక్షం అలయెన్స్ ఫర్ ది యూనిటీ ఆఫ్ రుమేనియన్స్ (ఏయూఆర్) నాయకుడు జార్జి సైమన్ తొలి రౌండ్‌లో గెలుపొందారు. ఈ నెల 18న జరగబోయే రెండో రౌండ్ ఎన్నికల్లో సైతం ఆయనదే విజయమన్న అంచనాలున్నాయి. వచ్చే సెప్టెంబర్‌లో ఎన్నికలు జరగబోయే నార్వేలో కూడా ట్రంప్ ప్రభావం కనబడుతోంది. అక్కడి అధి కార లేబర్ పార్టీకి ఓటమి తప్పదని జనవరిలో వివిధ సర్వేలు ప్రకటించగా, ఆ మరుసటి నెలకల్లా అంతా మారిపోయింది. ఇప్పుడు లేబర్ పార్టీయే గెలుపుగుర్రంగా కనబడుతోంది.కరోనా దాపురించినప్పటి నుంచీ ఆస్ట్రేలియా ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కాదు. ముఖ్యంగా మూడేళు ్లగా ఆ దేశంలో ఉత్పాదకత తీవ్రంగా దెబ్బతింది. ద్రవ్యోల్బణం పెరిగింది. దాన్ని తగ్గించటానికి ఆస్ట్రేలియా రిజర్వ్‌బ్యాంక్ 13 సార్లు వడ్డీరేట్లు పెంచింది. ఫలితం లేకపోగా అధిక ధరల కారణంగా కొనుగోళ్లు ఆగిపోయి గృహనిర్మాణ రంగం పడకేసింది. వీటన్నిటి వల్ల జీవన ప్రమాణాలు పడిపోయాయి. ఇవన్నీ చూసి తదుపరి ఎన్నికల్లో తమదే విజయమని కన్సర్వే టివ్ పార్టీ కలలుగంది. అమెరికాలో ట్రంప్‌కు పెరుగుతున్న మద్దతు చూసి అదే తరహా ప్రకటనలు చేసి ఆ పార్టీ నాయకుడు డటన్ మొదట్లో వోటర్ల మెప్పు పొందినమాట వాస్తవం. ప్రభుత్వ రంగంలో 40,000 ఉద్యోగాలు రద్దుచేస్తామని, వలసల విషయంలో కఠినంగా వుంటామని, ఉదార వాద విధానాలైన భిన్నత్వం, అందరినీ కలుపుకొనిపోవటం వగైరాలకు కాలం చెల్లిందని ఆయన పదే పదే ప్రకటించారు. ఆస్ట్రేలియా మొదటి నుంచీ అమెరికా మిత్ర దేశమే. అయినా ట్రంప్ ఏమాత్రం కనికరించలేదు. అందరితోపాటు ఆస్ట్రేలియాపైనా భారీయెత్తున సుంకాలు పెంచుతా మని ప్రకటించారు. ఇవింకా అమల్లోకి రాకపోయినా అమెరికా%-%చైనా వాణిజ్య యుద్ధం కారణంగా అసలే అంతంతమాత్రంగా వున్న ఆర్థిక వ్యవస్థ మరింత అనిశ్చితిలోకి పోయింది. ఈ దశలో డటన్ తనకు ట్రంప్‌తో వున్న వ్యక్తిగత సాన్నిహిత్యం వల్ల ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థను సునాయాసంగా గట్టెక్కిస్తానని హామీ ఇచ్చారు. కానీ ట్రంప్ దూకుడు కారణంగా స్టాక్ మార్కెట్లన్నీ బోర్లా కొట్టడంతో డటన్‌కు దిక్కుతోచలేదు. దాంతో ట్రంప్ ప్రస్తావన మానుకున్నారు. కానీ అప్పటికే జరగా ల్సిన నష్టం జరిగిపోయింది. జనం లేబర్ పార్టీకే వోటేయాలన్న నిర్ణయానికొచ్చారు.సింగపూర్ సైతం ఆర్థిక అస్థిరతలో కొట్టుమిట్టాడుతోంది. అసలే వాణిజ్యం దెబ్బతిని వుండగా ట్రంప్ అధిక సుంకాల ప్రకటన మరింత దెబ్బ తీసింది. ఆస్ట్రేలియా మాదిరే ఆ దేశంలోనూ పౌరులకు సొంతిళ్లు సమకూర్చుకోవటం సమస్యగా మారింది. పెరిగిన ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం, ఉద్యో గాలు కోల్పోతామన్న భయాందోళనలు ప్రజల్ని వణికిస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అంచనాల కన్నా జీడీపీ చాలా తగ్గి 3.8 శాతానికొచ్చింది.వచ్చే త్రైమాసికంలో అది 2 శాతం మించక పోవచ్చు. ట్రంప్ సుంకాల బెదిరింపు సరేసరి. అందుకే ఈ అనిశ్చితిలో పాలకపక్షాన్నే మరోసారి గెలిపించటం ఉత్తమమన్న నిర్ణయానికొచ్చారు. కనుకనే పీఏపీ వోట్ల శాతం 61.2 నుంచి 65.67కి పెరి గింది. సింగపూర్ ఎన్నికల్ని విదేశీ మదుపుదార్లు, అంతర్జాతీయ మీడియా, వివిధ దేశాల ప్రభుత్వాలు శ్రద్ధగా గమనించాయి. ఈ అయిదేళ్లూ సింగపూర్ ఎదుర్కొన్న సమస్యలు అలాంటివి మరి.ఏతావతా ఇప్పటికి ఒక్క రుమేనియా మినహాయించి ట్రంప్‌ను చూసి వాతలు పెట్టుకుంటున్న నాయకులంతా ఊహించని ఓటమితో ఖంగుతింటున్నారు. నిరుడంతా మితవాద పక్షాలు ఎక్కడి కక్కడ విజయం సాధించగా, ప్రస్తుతం ఆ పక్షాలకు ఎదురుగాలి వీస్తోంది. అయితే గెలిచిన పక్షాలు చుట్టుముడుతున్న ఆర్థిక సంక్షోభాలకు ఎదురీదటం, జనం మెప్పు పొందటం అంత సులభమేమీ కాదు.ప్రపంచంతోపాటే మనమూ అని ఈ సంక్షోభాల్ని సరిపెట్టుకునే పరిస్థితుల్లో వారు లేరు. కనుక సమస్యలకు దీటైన పరిష్కారాలు కనుగొనటానికి గద్దెనెక్కిన నాయకులు ప్రయత్నించాల్సి వుంది. వారి మాటెలావున్నా ప్రపంచమంతటా తన కారణంగా మితవాద పక్షాలు బోర్లా కొట్టడాన్ని చూసైనా ట్రంప్ తన విధానాలను మార్చుకుంటారా, లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

# ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం

మొదటిపేజీ తరువాయి

**సమ్మెను వాయిదా మాత్రమే వేస్తున్నాం –**

సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ లో సమ్మె చేయక తప్పదని హెచ్చరించింది. సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని, ఆర్టీసీ కార్మికులంతా సమన్వయంగా ఉండాలని, మరోసారి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలనిర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు.

'రవాణా శాఖ మంత్రి తో చర్చలు జరిపాం..Rtc యూనియన్ ల పై ఆంక్షలను ఎట్టివేస్తామని హామీ ఇచ్చారు. Rtc లోఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తాం అన్నారు. ఉద్యోగం భద్రతపై సర్కులర్ విడుదల చేస్తామన్నారు. విద్యుత్ బస్సులు కేంద్రం నుంచి రాయితీ లో కొని Rtcకీ ఇప్పిస్తామన్నారు. కారుణ్య నియామకాలను రెగ్యులర్ ప్రాటిపథకన చేస్తామన్నారు.. Rtc ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం విషయంలో సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం,మంత్రిమీద నమ్మకం తో సమ్మెని తాత్కాలిక వాయిదా వేసుకుంటున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే మళ్ళీ సమ్మెలోకి వెళ్తాం' అని అన్నారు.

తమ హామీలపై స్పష్టత రాకపోతే తాము మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచే సమ్మెకు దిగుతామని గత నెల ఆరంభంలోనే ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు జేఏసీ నేతలు ఇటు ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు, అటు లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోవడంతోనే సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశాన్ని సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. ఈరోజు(మే 6వ తేదీ, మంగళవారం) వారిని చర్చలకు పిలిచింది.

**ఉద్యోగుల సమస్యలపై అధికారుల కమిటీ ఏర్పాటు**

ఒకవైపు ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చి ప్రభుత్వంతో చర్చలకు వెళ్లిన సందర్భంలోనే తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చల కోసం ఓ కమిటీని సర్కార్ చేసింది. ముగ్గురు సీనియర్ ఐఏఎస్ లతో కమిటీ ఏర్పాటు చేశారు. అధికారుల కమిటీలో నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్ లు ఉన్నారు. ఉద్యోగులతో వారి సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం ఈ అధికారుల కమిటీ విధి.

## పోటీపడ్డ 138 దేశాలు..

## CP సీవీ ఆనంద్‌కే అవార్డు

మొదటిపేజీ తరువాయి

మత్తుకు బానిసలైన వారిని మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. దీని అవగాహన కోసం చేపడుతున్న చర్యలను సైతం వివరించారు. దానికి సంబంధించి ఫలితాలను కూడా అంతర్జాతీయ వేదిక ముందుపెట్టారు. వీటన్నింటిని పరిశీలించిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ ప్రతినిధులు ఎక్స్ లెన్స్ ఇన్ యాంటీ నారకోటిక్స్ అవార్డుకు సీవీ ఆనంద్ ను ఎంపిక చేస్తున్నట్లు ప్రకటించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ.. 'న్యాయస్థానం నన్ను నిర్దోషి గా ప్రకటించింది, న్యాయస్థానంకి ధన్యవాదాలు. ఏ తప్పు చేయకపోయిన కోర్ట్ మెట్లు ఎక్కాను. పన్నెడున్నర సంవత్సరాలు నన్ను రాజకీయంగా అవమానించారు. ఈ కేసులను ముందు పెట్టి నన్ను రాజకీయంగా అణిచివేయాలనుకున్నారు న్యాయస్థానం మీద నమ్మకం ఉంచాను కాబట్టి ఇవ్వాళ నాకు న్యాయం జరిగింది.

నాపై ఎన్ని ఆరోపణలు చేసినా నా నియోజకవర్గ ప్రజలు నా వెంట నిలబడ్డారు' అని అన్నారు. కేసు నమోదు అయిన తరువాత ఇదే సీబీఐ కోర్ట్ కి నేను కన్నీళ్లతో కోర్ట్ మెట్లు ఎక్కాను. నాపై రాజకీయంగా ఎన్నో ఆరోపణలు చేశారు. నేను అవినీతి చేశానని, జైలుకు పోతానని హేళన చేశారు. ఇన్నాళ్లకు నాకు న్యాయం జరిగింది' అని అన్నారు సబితా ఇంద్రారెడ్డి.

## 'కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్‌కు ముప్పుగా మారింది'

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్ కు ముప్పుగా దాపురించిందని ధ్వజమెత్తారు.'కేసీఆర్ నిర్వహాకం వల్ల నెలకు రూ. 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తుంది. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలి. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా?, ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్?. ఎందరో ఉద్యమకారులను అవమాన పరిచి బయటకు పంపిన చరిత్ర మీది. అప్పులు, అమ్మకాలు తప్ప మీరు చేసిన అభివృద్ధి శూన్యం. మీరు చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారు. మీ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నాం' అని మంత్రి సీతక్క తెలిపారు.

## ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు: ఎంపీ ఈటల

మొదటిపేజీ తరువాయి

నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023-24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు.. 2023-24లో రూ.20వేల కోట్లు ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోంది" అని ఈటల రాజేందర్ వివరించారు.

## గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు.. 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన పలు కట్టడాలతో పాటు రోడ్డును కబ్జా చేసి నిర్మించిన ప్రహారీగోడలను కూల్చివేసింది. మొత్తం15 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది.గాజులరామారంలోని సర్వే నంబరు 354లో ఉన్న ప్రభుత్వ భూమిలో కేఎల్ యూనివర్సిటీ 5 ఎకరాల భూమిని ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆ 5 ఎకరాలతో పాటు మరో 10 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2009లో ఈ భూమిని రాజీవ్ స్వగృహ నిర్మాణాలకు కేటాయించింది. అక్కడ నిర్మాణాలు రాకపోవడంతో భూమి కబ్జా చేసి షెడ్లు వేశారు స్థానిక నాయకులు. ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూమి పేరిట బోర్డులు ఏర్పాటు చేశారు హైడ్రా అధికారులు.ఉదయం గచ్చిబౌలిలో కూల్చివేతలు చేపట్టింది హైడ్రా.. గచ్చిబౌలిలోని అక్రమకట్టడాలను తొలగించింది హైడ్రా. స్థానిక సంధ్య కన్వెన్షన్ ప్రాంతంలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్ లో అక్రమ కట్టడాలను గుర్తించిన హైడ్రా.. లే అవుట్ లో రోడ్స్, పార్క్ లో ఆక్రమణలను తొలగించింది. అనుమతులు లేని కట్టడాలను కూల్చేసినట్లు తెలిపారు అధికారులు.లేఅవుట్లో తమ ప్లాట్లు కనిపించకుండా నిర్మాణాలు చేపట్టారంటూ ప్లాట్ల యజమానులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగింది హైడ్రా. ఈ క్రమంలో సంధ్య కన్వెన్షన్ మినీ హాల్ తో పాటు , కిచెన్, రెస్ట్ రూమ్ లను కూల్చేశారు హైడ్రా అధికారులు. లేఅవుట్ ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్ తొలగించారు అధికారులు.

## మనీలాండరింగ్ కేసులో భారతీయ బిలియనీర్‌కు ఐదేళ్ల జైలు

మనీలాండరింగ్ కేసులో దుబాయ్‌లో నివసిస్తున్న భారతీయ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి అక్కడి కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. షెల్ కంపెనీల నెట్‌వర్క్ ద్వారా మిలియన్ దిర్హామ్‌లను లాండరింగ్, అనుమానస్పద లావాదేవీలకు పాల్పడినందకు బల్వీందర్‌కు ఈ శిక్షపడింది. అంతేకాక.. ఈ ప్రముఖ వ్యాపారవేత్తకు 5లక్షల ఆఊఉ (రూ.1.14 కోట్లు-)తో పాటు- 150 మిలియన్ ఆఊఉ(రూ.344 కోట్లు-) జరిమానా విధించింది. ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత దేశం వదిలి పోవాలని కోర్టు ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో సాహ్నితో పాటు-.. అతని కొడుకుతో కలిపి మరో 32 మంది ఉన్నట్లు- తెలుస్తోంది. ఇందులో కొందరు తప్పించుకుని తిరుగుతున్నట్లు- సమాచారం.

## బలూచిలో భారీ పేలుడు ఏడుగురు పాక్ జవాన్ల మృతి

పాకిస్థాన్ లోని బలూచిస్థాన్‌లో భారీ పేలుడు సంభవించింది. దక్షిణ బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో పాకిస్తాన్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని దుండగులు భారీ ఐఈడీ బాంబ్‌ను పేల్చారు. ఈ ఘటనలో ఏడుగురు పాక్ జవాన్లు మృతి చెందగా.. మరికొందరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారని వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఈ దాడికి ఇంకా ఏ సంస్థ బాధ్యత వహించలేదు. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు మొదలుపెట్టారు. ఏప్రిల్ 15న బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో పోలీసు ట్రక్కును లక్ష్యంగా చేసుకుని భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడులో పేలుడులో ముగ్గురు వ్యక్తులు మరణించగా, 19 మంది గాయపడ్డారు. ఈ ఘటన మురవకముందే మరోసారి ఆర్మీ వాహనమే లక్ష్యంగా అలాంటి తరహా దాడే జరిగింది. ఈ ఘటనపై పాక్ ఆర్మీ విచారణ మొదలుపెట్టింది. కాగా, బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గత కొంతకాలంగా పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్ స్వాతంత్యం పోరాడుతోన్న విషయం తెలిసిందే. గతంలో పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది, భద్రతా దళాలను లక్షయంగా చేసుకుని బీఎల్ఏ ఇటు-వంటి దాడులను చేసింది. 2025, మార్చిలో బలూచిస్తాన్‌లో ఏకంగా జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బీఎల్ఏ వేర్పాటు-వాదులు హైజాక్ చేయడం సంచలనం రేపింది. పాకిస్తాన్ ఆర్మీ, భద్రతా దళాలను టార్గెట్ చేసుకుని దాడి చేయడం బీఎల్ఏకు అలవాటే కావడంతో.. తాజాగా జరిగిన దాడి వెనక కూడా వీరి హస్తమే ఉన్నట్లు- అధికారులు అనుమానిస్తున్నారు.

## భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మక ఒప్పందపై మోడీ హర్షం

భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరు దేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన మోడీ.. భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదరడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ అగ్రిమెంట్ రెండు దేశాలకు లాభాదాయకం. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మక మైలురాయి. ఇది మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుంది. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టు-బడి, వృద్ధి, ఉద్యోగ సృష్టి, ఆవిష్కరణలను ఉత్ప్రేరకపరుస్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## రైలుబోగీలోసీటు దక్కిన వారు మరొకరిని రానివ్వరు

- భారత్‌లో రిజర్వేషన్లు కూడా అంతే
- రిజర్వేషన్లపై జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు

రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఓబీసీ రిజర్వేషన్లపై వాదనల సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరిగిన వాదనల సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు. సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన వర్గాల (ఓబీసీ) రిజర్వేషన్ల గురించి సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకరనారాయణనన్ వాదిస్తున్న సందర్భంలో జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.రిజర్వేషన్లు రైలు భోగీ లాంటివి. సీట్లు దొరికించుకున్న వాళ్లు మరొకరిని రానివ్వరని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మహారాష్ట్రలో రాజకీయంగా వెనకబడ్డారా లేదా నిర్ధారించకుండా బంతియా కమిషన్ ఓబీసీలకు రిజర్వేషన్ ఇచ్చిందని అడ్వకేట్ శంకరనారాయణన్ వాదించారు. ఈ సందర్భంగా.. రైలు భోగీలో సీటు- దొరికిన వారు మరొకరికి సీటు ఇవ్వడానికి ఇష్టపడరని, ఇండియాలో కూడా రిజర్వేషన్ సిస్టం ఇలాగే ఉందని అన్నారు. జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24 నుంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. మే 14 నుంచి జస్టిస్ గవాయ్ సీజేఐ గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన పదవీ విరమణ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు 2016-17 నుంచి ఇప్పటి వరకు జరగలేదు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**కబురు న్యూస్,నిజామాబాద్,మే 06 :**
రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి,నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.మాక్లూర్ మండలంలోని మాదాపూర్,మాక్లూర్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు,రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని,ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని,ముఖ్యంగా లారీల కొరత,హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు.గన్నీ బ్యాగులు,ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,తేమ శాతం



కొలిచే మీటర్లు,గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని,క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు.అదనపు కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్,ఐకేపీ డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

# అక్రమ వలసదారులను తిరిగి పంపించాలి...

**కబురు న్యూస్,బోధన్ మే 06..**
విదేశీ అక్రమ వలసదారులను వెంటనే వారి దేశాలకు పంపించాలని బోధన్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పెహల్గం ఉగ్రదాడి తరువాత దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలో భాగంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ ముస్లిం వాసులు ఉండకూడదని కేంద్ర హోం శాఖ నిర్ణయించడం జరిగిందన్నారు. బోధన్ లో కూడా గతంలో జరిగిన పరిణామాలు దృష్టిలో ఉంచుకొని పాకిస్తాన్ ,



బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యాలు ఉండే ఆస్కారం ఉందని, కావున అధికారులు కార్టన్ సెర్చ్ రూపంలో జల్లెడ పట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గతంలో బోధన్ లో గతంలో ఒకే ఇంటి అడ్రస్ పైన 40 పాస్ పోర్ట్ లు జారీ సంగతి, బోధన్ ప్రాంతంలో ఎన్ఐఏ సోదాలు నిర్వహించిన విషయాలను గుర్తు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలలో కాటన్ సెర్చ్ చేసి వారి పత్రాలను తనిఖీలు చేసి అలాంటి వారిని వెంటనే దేశం నుండి పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు, కోలిపాక బాలరాజు, మాజీ ఫ్లోర్ లీడర్ మాసినీ వినోద్, గాదె సందీప్, ఎనుగంటి గౌతం కందికట్ల వాసు, ఏశాల సూరి, యోగిరాజ్ వైద్య, పప్పుల వేణు, శ్రీకాంత్, చరణ్, కృష్ణ, వెండి గంగాధర్, కిరణ్, శ్రీకాంత్,రోహిత్,లోకేష్ గౌడ్ రాజు,సంతోష్,కిషోర్, కస్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్...**

**కబురు న్యూస్,నిజామాబాద్,మే 06 :**
భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం బుస్సాపూర్,మెండోరా గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ,హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి,రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి,వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై




అవగాహన కల్పించారు.రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మెండోరా మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక,జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెంవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు.రైతులు,ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,మెండోరా తహసీల్దార్ సంతోష్ రెడ్డి,ఇతర అధికారులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనరుకు బిఎల్టీయూ సమ్మె నోటీస్



**కబురు న్యూస్,నిజామాబాద్,మే 06 :**
మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా మంగళవారం బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బీఎల్ టీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సమ్మె నోటీస్ ఇచ్చినట్లు బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వర్గానికి కనీస వేతనం రూ 30 వేలు,ఈపిఎఫ్ పెన్షన్ 15 వేలలు అమలు చేయాలని,కార్మికులపై పని భారం తగ్గించి పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని బహుజన కార్మిక వర్గాన్ని కోరారు.మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్,వాటర్ సెక్షన్ అద్యక్షులు కొమ్ము రాహుల్ జిల్లా నాయకులు ఆర్.మురళి,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు నవీన్ లు పాల్గొన్నారు.

# ఎంఎల్ హెచ్ పిలకు బ్రిడ్జి కోర్సు ప్రారంభం



**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మే 06 :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో నూతనంగా నియామకం జరిగిన ఎం ఎల్ హెచ్ పిలకు మూడు నెలల బ్రిడ్జి కోర్సును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ మంగళవారం ప్రారంభించారు.ఆయుష్మాన్ ఆరోగ్య లో పనిచేస్తున్న ఎమ్ ఎల్ హెచ్ పి లకు వివిధ జాతియ ఆరోగ్య కార్యక్రమాలు,మాతా శిశు సంరక్షణ,జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం,జీవనశైలి వ్యాధులు,ప్రజారోగ్య పరిరక్షణ,ఆరోగ్య కార్యక్రమాల ఆన్ లైన్ ఎంట్రీ,పిసిపిఎన్డిటి,జాతీయ ఆరోగ్య మిషన్ అంశాలపై మూడు నెలలు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ శిక్షణలో ఉమ్మడి జిల్లాకు చెందిన నిజామాబాద్,కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ఎమ్మెల్ హెచ్ పి లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించబడునని కావున ఎంపిక చేయబడిన అందరూ ఏం ఎల్ హెచ్ పి లు క్రమం తప్పకుండా హాజరై వివిధ ఆరోగ్య అంశాల్లో నైపుణ్యత సాధించి ప్రజారోగ్య పరిరక్షణకు సిద్ధం కావాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ రాజు,డిహెచ్ఈ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామ మందిరం అభివృద్ధికి కృషి చేస్తాం...



**- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..**



**కబురు న్యూస్,బోధన్, మే 06..**
బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ శ్రీ కోదండ రామాలయం అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ రామ మందిరం కమిటీ సభ్యులు నిర్మించిన వసతి గృహాలను మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించి, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు అదనపు గదులను పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు. ముందుగా శ్రీ రామ మందిరంలో సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాయకులు బిల్లా రామ్మోహన్, తూము శరత్ రెడ్డి, దామోదర్, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్వర శర్మ, లక్ష్మణ్ గుప్తా, శంకర్ రామరాజు, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

# దొంచంద గ్రామానికి చెందిన మహిళ అదృశ్యం

**కబురు న్యూస్,ఏర్గట్ల,మే 06 :**
మండలంలోని దొంచంద గ్రామానికి చెందిన గోలి అంకిత(24)అనే మహిళ ఈ నేల 5వ తేదీ నుండి కనబడుట లేదని ఏర్గట్ల ఎస్సై బి.రాము మంగళవారం వారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం,దొంచంద గ్రామానికి చెందిన గోలి అంకిత ఈ నేల ఐదవ తేది సాయంత్రం షాప్ కి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదని,తన ఆచూకీ దొరకటం లేదని అంకిత భర్త నరేష్ పిర్యాదు లో తెలిపారని,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



# పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం



**కబురు న్యూస్,ఏర్గట్ల,మే 06 :**
ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం,స్థానిక విడిసి సభ్యులు శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ జావీద్ మాట్లాడుతూ,తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే గాకుండా తమ విద్యార్థులు కూల్సన్ భీ 538, 526 కొండూరు సుశాంత్ 526 మార్కులు సాధించి పాఠశాల పేరు నిలిచేలా చేసారని అన్నారు.విద్యార్థుల విజయాల వెనక ఉపాధ్యాయుల అంకితభావం,నిబద్దత,విద్యార్థుల నిరంతర కృషి పాఠశాల స్థాయిని మరింతగా పెంచాయన్నారు.ప్రతి విద్యార్థి ఇలాగే చదువు ల్లో ప్రతిభ కనబరుస్తూ,బాగా చదివి ఉన్నత స్థాయి కి ఏదిగి,తల్లి దండ్రులకు,పాఠశాలకు,గ్రామం,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్,విడిసి పెద్దలు అంబటి రాజేశ్వర్,నర్ర అశోక్,పిఆర్టియు మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,ఉపాధ్యాయులు సుధాకర్,నవీన్,భూపతి,పాల్గొన్నారు.

# నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ బదిలీ

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మే 06 :**
నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ బదిలీ అయ్యారు.డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.కాగా నిజామాబాద్ ట్రాఫిక్ విభాగం నూతన ఏసీపీగా సీటీసీలో ఉన్న మస్తాన్ అలీకి బాధ్యతలు అప్పగించారు.ఏసీపీ నారాయణను డీజీపీ కార్యాలయనికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సంఘటిత శాంతి ఉద్యమాలు చేద్దాం...

**- ముస్లిం మైనారిటీల హక్కుల సాధన కోసం గాంధీ మార్గాన్ని అనుసరిద్దాం...**
**- హజ్ యాత్రికులఆత్మీయ సమ్మేళనంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి పిలుపు...**



కబురు న్యూస్,ఖమ్మం మే 06 :
ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఐక్యమై శాంతి పోరాటాల ద్వారా ముందుకు వెళ్దామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అన్నారు.. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో డాక్టర్ నజీరుద్దీన్ నివాసంలో హజ్ యాత్రికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ భూములను తమకు కాకుండా చేస్తుందని ఆయన ఆరోపించారు.. వక్ఫ్ భూములు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సొత్తు కాదని, వక్ఫ్ భూములపై వారి పెత్తనం ఉండదని, తమ వక్ఫ్ భూములను తాము సాధించుకుని, వక్ఫ్ భూములను పరిరక్షించుకునేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఒక దిక్సూచిగా నిలవ బోతుందని ఆయన అన్నారు.. జాతిపిత మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ చూపిన మార్గంలో గాంధేయ వాదంతో ముందుకు వెళుతూ... తమ హక్కులను సాధించుకుందామని సూచించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేసే వరకు తమ సంస్థతో శాంతియుత పోరాటాలు ఊర్వహిస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మత పెద్ద ముఫ్తీ సిజావుద్దీన్ మాట్లాడుతూ...ఐక్య మత్యంతో ముందుకు వెళుతూ... చట్టం రద్దు కోసం పోరాడే నాయకత్వాన్ని భుజస్కందాలపై మోస్తూ.. ఇంతటి బాధ్యతలను నిర్వర్తిస్తున్న జనాబ్ సయ్యద్ సాదిక్ అలి కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, సాదిక్ అలీ ఏ పిలుపు నిచ్చిన కూడా తాము శాంతీ యుత పోరాటాలలో భాగస్వామ్యాల మవుతామని తెలిపారు.. వక్ఫ్ చట్టం వలన ప్రమాద ఘంటికలున్నాయని, అర్థం చేసుకుని మనమంతా సంఘటితంగా ముందుకు వెళ్ళక పోతే పెను ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. నేటి సమాజంలో లోతుగా నల్ల చట్టాలపై విశ్లేషించుకోని యెడల భావితరాలు భారీ మూల్యం చెల్లికోక తప్పదని, అందుకే మన మంతా వక్ఫ్ సవరణ చట్టం రద్దు జరిగే వరకు విశ్రమించుకుండా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు..ఈ హజ్ యాత్రికుల ఆత్మీయ సమ్మేళనంలో హజ్ యాత్రికుల పర్యవేక్షకులు. జనాబ్ నవాలుద్దిన్, డాక్టర్ నజీరుద్దీన్, దస్తగిరి, జనాబ్ హసన్, బాబు, సత్తార్, ముస్తఫా, జానిమియా, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో





కబురు న్యూస్,ఖమ్మం మే 06 :
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి,డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి, మహమూద్ అలీ,వీ.శ్రీనివాస్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, శాసనమండలి మాజీ ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,కే.పీ.వివేకానంద, కాలేరు వెంకటేష్,ముఠా గోపాల్, మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖరరెడ్డి,మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,బొల్లం మల్లయ్య యాదవ్,గండ్ర వెంకటరమణారెడ్డి,రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవీప్రసాద్ రావు,చిరుమళ్ల రాకేష్ తదితరులు హాజరయ్యారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



కబురు న్యూస్,ఖమ్మం మే 06 :
ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన యండీ. హనీఫ్ కుటుంబ సభ్యులకు రూ.14,98,610/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## పార్టీ జెండానే...శ్వాసగా...

**- పోరాట యోధుల సేవలు ప్రశంసనీయం...**
**- ఆర్.పి.వి. వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అధ్వర్యంలో కామ్రేడ్స్ కు ఘన సత్కారం..**
**- అలసి సొలసిన భుజాల కామ్రేడ్స్ ల ఇంటి తలుపు తట్టి పలకరించిన ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి..**
**- సయ్యద్ సాదిక్ అలికు వివరించి పార్టీ ఘన చరిత్రను గుర్తు చేసుకున్న రాజకీయ పండితులు..**
**- ఆర్. పి. వి. సంస్థ కమిటీ నిర్వహణలో కోశాధికారి మహిళకు ప్రాతినిధ్యం కలిపించి ముస్లింలను చైతన్య వంతులను చేయడం ఆర్.పి.వి సంస్థ సాదిక్ అలికే సొంతం..:: గుర్రం అచ్చయ్య...**







కబురు న్యూస్,ఖమ్మం మే 06 :
కార్మిక, కర్షక, ప్రజాసమస్యల పరిష్కారం కోసం వామపక్ష, ఇతర కార్మిక సంఘాలకు చెందిన ఆయా పార్టీ జండాలను మోసి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేసిన పోరాట యోధులకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఆధ్వర్యంలో మే డే వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం నగరంలో వామపక్ష , ఇతర పార్టీ సీనియర్ నాయకులకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది..
గత అనేక ఏండ్లుగా శ్రమిస్తూ... పార్టీ సీనియర్ నేతల సలహాలు సూచనలతో.. వారి పోరాట పటిమను తమ శ్వాసగా... పార్టీ జెండాలను తమ భుజ స్కందాలపై మోసి... పార్టీ బలోపేతం కోసం ఆనాడు అవిశ్రాంతంగా శ్రమించి.. సిపిఎం, ఐ.ఎన్.టి.యు.సి. ల తరఫున కార్మిక, కర్షక, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ... సీనియర్ నాయకులలో ఒకరిగా మెలుగుతూ.. పార్టీలలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యమాలలో తాము సైతం అంటూ...ఆనాటి తమ ఉద్యమ చరితను జ్ఞప్తి చేస్తూ.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి.. వారి నివాసాలకు వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ.. వారి పోరాట పటిమను వారి మాటల్లోనే తెలియ పరుస్తూ.. సాదిక్ అలి అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.. వారి సేవలకు నిదర్శనంగా వారి శ్రమకు గుర్తింపుగా సముచిత గౌరవాన్ని ఇస్తూ.. సత్కరించడం హర్షించదగిన అంశమని ఆయన అన్నారు..ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ధనాల కొండయ్య మాట్లాడుతూ..తమ పార్టీ కార్యక్రమాలలో భాగంగా ఆనాడు సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు, సీనియర్ నాయకుల ఉద్యమ నేపథ్యంను గుర్తుచేసుకున్నారు..అనంతరం గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ.. తాను సీపీఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ పార్టీ విధి విధానాలలో చురుకుగా వ్యవహరిస్తూ.. పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును నేటి వరకు అకుంఠిత దీక్షతో నిర్వహిస్తూ.. వస్తున్నానని అన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థను సయ్యద్ సాదిక్ ఆలి నెలకొల్పి కోశాధికారి శాఖను మహిళలకు కేటాయించడం అనేది మీ సామాజిక వర్గంపై మతవాదులు, మితవాదులు, పాలక వర్గాలు... ముస్లిం మహిళలపై వేసే అభాండాలకు పులిస్టాప్ పెట్టినట్లయిందని ఆయన అన్నారు.. అదే స్ఫూర్తితో అన్ని శాఖలను బలోపేతం చేసి విమర్శకుల నోళ్లు మూయించాలన్నారు... మహిళలకు కోశాధికారి శాఖను కేటాయించడం పట్ల వారు ఆ శాఖకే వన్నె తెచ్చే విధంగా కార్యాచరణను రూపొందించిన సయ్యద్ సాదిక్ అలి కు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ రాజీవ్ గృహ కల్ప ప్రాంత నూతన కమిటీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం ఐ ఎన్ టి యు సి నేత నున్నా మాధవరావు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంతంలో హమాలిల సంస్యల పరిష్కారం కోసం పరిష్కారం కోసం కృషి చేస్తూ... వస్తున్నామని..ఆయన అన్నారు.. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలి వారికి శాలువాతో ఘనంగా సత్కరించారు..

## కార్మికుల అండ ఎర్రజెండా...

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి**

కబురు న్యూస్,ఖమ్మం మే 06 :



చికాగో నగరంలో చెందిన నెత్తుటిలో తడిసిన ఎర్రగుడ్డ సాక్షిగా కార్మికులకు అండగా నిలుస్తుంది ఎర్ర జెండా నేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఆరె కోడు గ్రామంలో మే డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని వెంకటరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు... 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ (భారత కమ్యూనిస్టు) అన్నారు. నాటి నుంచి నేటి వరకు నిస్వార్థంగా ప్రజల పక్షాన నిలుస్తున్నట్లు తెలిపారు. శ్రమ దోపిడీకి ఎదురెడ్డి నిలిచి అనేక కార్మిక హక్కులు సాధించడంలో ఎర్రజెండా కీలక భూమిక పోషించిందన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్ విధానాలతో కార్మికుల హక్కులు కాలరాసే కుట్ర జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో నాడు ఏ విధంగానైతే ఎర్ర జెండా అండగా నిలిచిందో మరలా ఆ జెండా రెపరెపలాడాలని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. ఇది సిపిఐ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసంతో కలిగిందన్నారు. కావున కామ్రేడ్స్ ప్రజల పక్షాన పోరాడుతూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీలు పగిళ్ల వీరభద్రం, ఆరంపుల సైదులు, సిపిఐ మండల నాయకులు వెంపటి సురేందర్, గ్రామ నాయకులు ఆరంపుల కొరివి వీరన్న, కొలిచలం శ్రీను, ఉప్పుగుండల వెంకటేశ్వర్లు, కొల్లి సురేష్, గుర్రం ఉప్పలయ్య, సిలివేరు

## మే 20 దేశవ్యాపిత కార్మిక సంఘాల సమ్మె.

# ఆశ వర్కర్ల సమ్మె నోటీసు

కబురు న్యూస్,ఖమ్మం మే 06 :
సిఐటియు నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని ఆశ వర్కర్లకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా 50 లక్షల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తారీకున జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె సందర్భంగా తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ సిఐటియు ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎం వెంకటాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారునికి సమ్మె నోటీసు ఇచ్చారు.
ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ




ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత స్కీమ్ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని కనీస వేతనాలు అమలు చేయడం లేదని కార్మికులుగా గుర్తించడం లేదని ఈ డిమాండ్స్ తో పాటుగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడలుగా తీసుకొచ్చేటువంటి వాటి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తారీకు జరుగుతున్న దేశవ్యాపిత సమ్మెలో ఆశ వర్కర్లు స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మండలంలో గ్రానైట్ రైస్ మిల్లులు తదితర పరిశ్రమలలో మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశ్వరి బి జ్యోతి జిల్లా నాయకులు భాగ్యమ్మ సుభద్ర మండల నాయకులు ఉష ఉమా నాగమణి నీలిమ కృష్ణవేణి సూరమ్మ అరుణ సుజాత తిరపమ్మ శ్రీవిద్య మరియు నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు వీరయ్య వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

## సెట-2025కి పకడ్బందీ బందోబస్తు

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మే 06 :
**తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సెట్%-%2025 పరీక్షాకేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీపీ సాయిచైతన్య మంగళవారం తెలిపారు.జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద ఈనెల 10వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు చేపడతామన్నారు.అండర్ సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడొద్దని,నిషేధిత వస్తువులతో సెంటర్ల వద్ద తిరుగొద్దని సీపీ సూచించారు.సెంటర్ ల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను 10వ తేదీన ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మూసి ఉంచాలని ఆదేశించారు.**



# మోడల్ రిజర్వాయర్ గా ఉస్మాన్ నగర్ జంట రిజర్వాయర్లు

**స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో వాల్వ్ నిర్వహణ**
**సోలార్ పవర్ తో లైట్లు, డ్రిప్ పద్దతిలో గార్డెనింగ్ నిర్వహణ..**
**ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 2లో పూర్తయిన రిజర్వాయర్లు**
**సందర్శించిన జలమండలి ఎండీ**
**ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశం**



**కబురు న్యూస్, హైదరాబాద్ మే 06 :**
ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్–2, ప్యాకేజీ 2లో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గంలోని ఉస్మాన్ నగర్ లో నిర్మిస్తున్న 4ఎంఎల్, 2ఎంఎల్ సామర్థ్యం కలిగిన జంట రిజర్వాయర్లను ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం సందర్శించారు.
ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో తాగునీటిని ఈ రెండు రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లు, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయి.. ఇప్పటికే రిజర్వాయర్ల ఇన్ లెట్, అవుట్ లెట్ నిర్మాణం పూర్తి కావడంతో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. ఇటీవలే ఎలక్ట్రికల్ పనులు, క్లోరిన్ రూమ్ పనులు పూర్తి చేయగా.. అంతర్గత రహదారులు, సుందరీకరణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారుల్ని ఎండీ ఆదేశించారు. రిజర్వాయర్లలో పంపు రూమ్, ఇన్ లెట్, అవుట్ లెట్ లు పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లను, కొత్త రిజర్వాయర్ల వల్ల లబ్ది జరిగే ప్రాంతాల వివరాలను, కొత్త కనెక్షన్లు.. డొమెస్టిక్, బల్క్ కనెక్షన్లు తదితర అంశాలపై ఆరా తీశారు.
ఉస్మాన్ నగర్ రిజర్వాయర్ల సర్వీస్ ఏరియాకు సబంధించిన వాటర్ ఆడిట్ ను ప్రారంభించామని.. ప్రయోగాత్మకంగా ఈ రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి, చివరి వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తెలుస్తాయని అన్నారు. దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తించి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే వేసుబాటు ఉంటుందని ఎండీ వివరించారు.
ఈ జంట రిజర్వాయర్ల పరిధిలో ప్రయోగాత్మకంగా డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ పై స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో లైన్ మెన్లు క్షేత్ర స్థాయిలో తిరగాల్సిన అవసరం లేకుండానే.. మొబైల్ యాప్ తో వాల్వులను నిర్వహించే విధంగా స్మార్ట్ వాల్వ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్ నెట్ ఆధారిత కమ్యూనికేషన్ తో ఆపరేట్ చేయొచ్చన్నారు. దీని వల్ల వాల్వ్ ఆపరేషన్ తో పాటు వాటర్ క్వాలిటీ, క్వాంటిటీ, క్లోరిన్ శాతం వివరాల్ని తెలుసుకోవచ్చని. ఈ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పూర్తిగా సోలార్ ఎనర్జీని ఉపయోగించుకుని పనిచేస్తుందని వివరించారు. బ్యాటరీ బ్యాకప్ సైతం ఉండటంతో.. నిర్వహణలో పవర్ సమస్యలు ఉండవన్నారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానం ఇప్పటివరకు సనత్ నగర్ లో సమర్థంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే రిజర్వాయర్ నీటి మట్టం.. క్లోరిన్ శాతము తదితర వివరాలను ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేసిన డాష్ బోర్డుకి అందేలాగా, ఒకవేళ రిజర్వాయర్ నుంచి సరఫరా చేస్తున్న నీటిలో క్లోరిన్ శాతం తగ్గితే వెంటనే సంబంధించిన అధికారులకు అలర్ట్ అందేలాగా ఆన్ లైన్ మానిటరింగ్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను అశోక్ రెడ్డి ఆదేశించారు.
వీటితో పాటు ఈ రిజర్వాయర్ ప్రాగణంలోని అన్ని లైట్లుకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి, ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగించి లైట్లు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ల ప్రాంగణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకానికి నీటిని శుద్ధి చేసిన నీటిని కాకుండా భూగర్భ గల జలాలను ఉపయోగించి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో గార్డెనింగ్ నిర్వహణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రిజర్వాయర్లపై వివరాలతో కూడిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నీరు పొదుపు చేసి.. వృథాను అరికట్టే విధానాల గురించి రిజర్వాయర్ కాంపౌండ్ వాల్ పై నినాదాలు రాయించాలన్నారు. రిజార్వాయర్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి ఆన్‌లైన్ మానిటరింగ్ కోసం జలమండలి ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. వీటికన్నింటికీ సంబంధించిన డిపిఆర్ ను తయారు చేసి సమర్పించమని ఈ సందర్భంగా ఎండీ అధికారులను ఆదేశించారు. అనంతరం రిజర్వాయర్ల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆఫీస్ రూమ్ నిర్మాణం పనులు పరిశీలించిన ఎండీ అధికారులకు పలు సూచనలు చేసారు.
రూ.30 కోట్లతో నిర్మిస్తున్న ఈ రెండు రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే.. దాదాపు లక్ష మంది జనాభాకు శుద్ధి చేసిన తాగునీరు లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం 55 బల్క్ కనెక్షన్లు రానున్నట్లు, అందుకోసం ఇప్పటికే 22 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ లైన్లను నిర్మించినట్లు పేర్కొన్నారు.
ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ – 2 స్వరూపం:
ఓఆర్ ఆర్ ఫేజ్ –2 ప్రాజెక్టును మొత్తం రూ.1200 కోట్ల వ్యయంతో చేపట్టగా.. కొత్తగా 71 సర్వీసు రిజర్వాయర్లు (140.50 మిలియన్ లీటర్ల సామర్థ్యం), 2758 కిలో మీటర్ల మేర నూతన పైపు లైను నెట్ వర్క్ ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే మొత్తం 3.6 లక్షల కుటుంబాలు, 25 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది. ఓవరాల్ గా ఇందులో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీలు, 24 గ్రామ పంచాయతీలు లబ్ధి పొందుతాయి. దీన్ని రెండు ప్యాకేజీల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు.
ప్యాకేజీ –1: మొదటి ప్యాకేజీలో రూ. 613 కోట్లతో 33 సర్వీసు రిజర్వాయర్లు, 1522 కిలోమీటర్ల మేర పైపు లైను నెట్ వర్క్ నిర్మాణం చేపడుతున్నారు. దీని పరిధిలోకి సరూర్ నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్ నగర్, ఇబ్రహీం పట్నం, ఘట్ కేసర్, కీసర (7 మండలాలు) వస్తాయి. మొత్తం 4.36 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది.
ప్యాకేజీ –2: రెండో ప్యాకేజీలో కొత్తగా 38 సర్వీసు రిజర్వాయర్లు, 1250 కిలో మీటర్ల మేర పైపు లైను నెట్ వర్క్ నిర్మాణం చేపడుతుండగా.. వీటికయ్యే ఖర్చు రూ. 587 కోట్లు. దీని పరిధిలోకి రాజేంద్రనగర్, శామీర్ పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, పటాన్ చెరు, ఆర్సీపురం, బొల్లారం (5 మండలాలు) వస్తాయి. మొత్తం 1.96 లక్షల మందికి లబ్ధి కలగనుంది.
ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, జీఎం, డిజిఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం రోజులలో పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**కబురు న్యూస్ పెద్దపల్లి, మే–06:**
పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కీంల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు

**మే 20 జాతీయ సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనండి**

**కబురు న్యూస్ హైదరాబాద్ మే 06:**
మే 20న తేదీన జరుగనున్న జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం (ఎఐటియుసి) అధ్యక్షురాలు పి.ప్రేంపావనీ, కన్వీనర్లు నండూరి కరుణ కుమారి, సి.హెచ్.సీతామహాలక్ష్మీ, డి.కమలారెడ్డిలు పిలుపునిచ్చారు. కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను 4 కోడ్‌లుగా రూపొందించి కార్మిక హక్కులను హరించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రను వ్యతిరేకిస్తూ తక్షణం 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ దేశంలో కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర సంఘాలు, అసోసియేషన్లు మే 20వ తేదీన సమ్మెకు పిలుపునిచ్చాయి. గతంలో కూడా కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ 27సార్లు దేశవ్యాపిత సమ్మెలు చేయటం జరిగింది. కోట్లాది మంది కార్మికులు ఈ సమ్మెలలో పాల్గొన్నారు.
కార్పొరేట్ల అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన, కస్తుర్భా బాలికల విద్యాలయం, సర్వశిక్షాభియాన్, గ్రామీణ ఉపాధి హామీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది మహిళా కార్మికులు తక్కువ వేతనాలతో ఎక్కువ పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారు. తమ శ్రమను వెచ్చిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చే విధంగా పనిచేస్తున్న వీరికి కనీసవేతనాలు, గ్రాట్యుటీ, సామాజిక భద్రతా చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం వీరి చట్ట భద్రతను హరించే విధంగా చేపట్టిన ఈ కార్మిక వ్యతిరేక విధానాలను ముక్తకంఠంతో శ్రామిక మహిళలంతా నిరసిస్తూ, 20వ తేదీన జరిగే సమ్మెలో వేలాదిగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయటం ప్రభుత్వానికి ఒక హెచ్చరిక కావాలి.

## రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించండి

**కబురు న్యూస్ హైదరాబాద్ మే6:**
మరియు రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించండి
: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్
దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని మరియు రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని అధికారులు మరియు సిబ్బందికి సూచించారు. ఈరోజు,అనగా మే 6, 2025 న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్ గారు, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఎమ్ లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల భద్రతను నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో సమన్వయాన్ని ఖచ్చితంగా పాటించాలని మరియు రైళ్లను నడుపుతున్నప్పుడు అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైళ్లు మరియు రోడ్డు ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి జోన్ వ్యాప్తంగా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లను ఖచ్చితంగా పాటించాలని ఆయన సిబ్బంది/అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్ మరియు సిగ్నలింగ్ అంశాలు మొదలైన వాటిపై కూడా ఆయన సమీక్షించారు మరియు పొగమంచు భద్రతా పరికరాల లభ్యతపై కూడా చర్చించారు. రైళ్లలో అగ్నిమాపక యంత్రాలను సరిగ్గా బిగించాలని మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు అనుసరించాల్సిన భద్రతా సూచనలు/మార్గదర్శక బోర్డులు/పోస్టర్‌లను ప్రదర్శించాలని ఆయన అధికారులను ఆదేశించారు.శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఆర్‌యుబిల (రోడ్ అండర్ బ్రిడ్జిలు) వద్ద నీరు నిలిచే ప్రదేశాలను ప్రాధాన్యతపై గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో నీరు నిలువకుండా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ ట్రాక్ వెంట కంచె (ఫెన్సింగ్) పనుల పురోగతిపై చర్చిస్తూ అధికారులను పశువులు ట్రాక్‌లపైకి ప్రవేశించే సున్నిత ప్రదేశాలను గుర్తించి, పశువుల రాకను తగ్గించడానికి వెంటనే ఫెన్సింగ్ పనులను చేపట్టాలని ఆదేశించారు. పశువుల రన్‌ఓవర్‌లపై రైతులకు అవగాహన కల్పించాలని మరియు అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి ట్రాక్ పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని ఆయన సూచించారు.తరువాత, జనరల్ మేనేజర్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అన్ని స్టేషన్లలో జరుగుతున్న స్టేషన్ పునరాభివృద్ధి పనులను సమీక్షించాలని డివిజనల్ రైల్వేమేనేజర్లను ఆదేశించారు. ప్రయాణీకుల భద్రత చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్మాణ సమయంలో అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించాలని మరియు భద్రతా నిబంధనలను పాటించడంలో రాజీ పడకూడదని ఆయన అధికారులను ఆదేశించారు. 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెనల నిర్మాణ నాణ్యతపై దృష్టి పెట్టాలని మరియు అవసరమైనచో మెరుగైన భద్రత కోసం అవసరమైన డిజైన్ అంశాన్ని సమీక్షించాలని కూడా ఆయన ఆదేశించారు.

## కేటీఆర్ కి మెదడు దొబ్బింది

**BRS వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎంపీ చామల ఆగ్రహం**
**భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**కబురు న్యూస్, హైదరాబాద్ మే 06 :**
కేటీఆర్ కి మెదడు దొబ్బిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారు కేటీఆర్ కి మెద, కళ్ల నొప్పులు దెబ్బకే పోయాయిప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు సమ్మె చేయొద్దు.. రాష్ట్రము బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారు గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కెసిఆర్ ఒక్క రోజు బయటికి రాలేదన్నారుసమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండు రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదుఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్ ను MLA చేసిండుఉద్యోగ సంఘ నేతలు మాట్లాడకుండా చేసిండుమిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేసిండనివస్తవా పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారుఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరుప్రతి రోజు తప్పుడు ప్రచారమే చేశారన్నారుతెలంగాణ లో బిల్లు లు రావడం లేదు.. అవన్నీ ఆ నాడు కెసిఆర్ పెట్టి పోయిండుమిగులు రాష్ట్రము ఇస్తే అప్పుల రాష్ట్రము చేశారుమీ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారుతెలంగాణ ప్రజలకు లెక్కలు తెలివి అనుకుంటున్నావా కేటీఆర్...?మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాకలాలు ఉన్నాయా?లక్ష 50 వేల కోట్లు అప్పు కట్టాముమిస్ వరల్డ్ కి ఖర్చు 250 కోట్లు కాదు.. 27 కోట్లేఅని
కేటీఆర్.. దోపిడీ లో భాగస్వామీ
తప్పుడు లెక్కలు చెప్పడం బావ్యం కాదు
మీరు దోచుకున్నత దేశంలో ఎవరూ దోచుకోలేదన్నారు
కేటీఆర్ కి శిగ్గు శరం లేదు
కాళేశ్వరం లో ఓ అధికారి జైలు కి వెళ్ళాడు
మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచనఅని
ని పగటి కలలు నెరవేరవు
రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేడు
మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదన్నారు
రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు
రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా?
మ్యానిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్ కి లేదు
ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదని
రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు
కేటీఆర్ చెపిన 2000 ఎకరాలు తీసుకురావాలన్నారు
ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి
పిట్ట కథలు చెబుతుండు
చెల్లె ను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు
సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు
కెసిఆర్ చేపిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు
దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దు
బకాయిలు ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు

## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండన్నారు

**లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి**
**రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి**
**గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలన్నారు**
**చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు**
**పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**
**అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు ఆదేశం**
**రివ్యూ మీటింగులో పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఎండోమెంట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ**



**కబురు న్యూస్ హైదరాబాద్ మే 06:**
భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రీయాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానం
సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి.

- మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలి
- కర్రే గుట్టల ప్రాంతాల్లో ఉన్న సాయుధ బలగాలను యుద్ధ ప్రాతిపదికన ఉపసంహరించాలి
- ఆదివాసీలపై హత్యాకాండ దాడులను నిలిపివేయాలి

**కబురు న్యూస్ మహాబూబబాద్ జిల్లా న్యూస్ మే 6:**
మహాబూబబాద్ జిల్లా పట్టణ పరిధిలో వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో బి విజయసారథి గుణగంటి రాజన్న సనప పొమ్మయ్య నందగిరి వెంకటేశ్వర్లు బుర్ర ఆనంద్ కొత్తపల్లి రవి కంచ వెంకన్న లు డిమాండ్ నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆఫీస్ వీరభవన్ లో



సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎమ్మెల్యే న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ ఎం సిపిఐ యు ల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణగంటి రాజన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శిసనప పొమ్మయ్య సిపిఐ ఎమ్మెల్ న్యూడెమోక్రసీ వైకే వర్గం నందగిరి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ బుర్ర ఆనంద్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తపల్లి రవి ఎం సి పి ఐ యు కంచ వెంకన్న లు మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మావోయిస్టులను అణిచివేస్తామని పేరుతో ఆపరేషన్ కగార్ పేరిట దేశంలో మరణ హోమం చేస్తుందని హెచ్చరించారు ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాల్లో దాడులు నిర్వహించి అక్కడ ఉన్న ఖనిజ సంపద కార్పోరేట్ వారికి అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ పేరిట మారణ హోమం సృష్టిస్తుందని పేర్కొన్నారు, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు జరపాలని పిలుపునిచ్చారు కర్రిగుట్టల ప్రాంతాల్లో మొహరించిన సాయుధ బలగాలను వెంటనే ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ డిమాండ్లతో మే 9న జిల్లా కేంద్రంలో ర్యాలీ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి, సమ్మెట రాజమౌళి భాస్కర్ రెడ్డి రామ్మోహన్ పెరుగు కుమార్ దుడ్డేల రామ్మూర్తి దేశ పల్లి నవీన్ బండపల్లి వెంకటేశ్వర్లు బిక్షపతి చింతకుంట్ల వెంకన్న కట్లోజు పాండురంగ చారి వరిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత



**కబురు న్యూస్ మహబూబాబాద్, జిల్లా మే.6:**
మహబూబాబాద్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు జిల్లాలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సమ్మర్ క్యాప్స్ కు స్పోర్ట్స్ మెటీరియల్ పంపటం జరిగింది. అందులో మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అట్టి స్పోర్ట్స్ మెటీరియల్ ను ఇనుగుర్తి క్యాంపుకు వాలీబాల్, గార్ల క్యాంపుకు బాస్కెట్ బాల్ స్పోర్ట్స్ మెటీరియల్ క్యాంప్ ఇంచార్జ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడాదికారి జ్యోతి, క్యాంప్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట,






**కబురు న్యూస్ జైపూర్ మే 6:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను మంగళవారం రోజున సింగరేణి ఫారెస్ట్ %ఉ% పర్యావరణ సలహాదారు మోహన్ చంద్ర పర్గేయిన్(రిటైర్డ్) ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ సందర్శించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శనకు విచ్చేసిన మోహన్ చంద్ర పర్గేయిన్ కు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) కే శ్రీనివాసులు పూల మొక్కతో స్వాగతం పలికారు, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ సందర్శనలో మోహన్ చంద్ర ప ర్గేయిన్ రెండు టీఎంసీల రిజర్వాయర్ ను, నీటి కుంటలను, రక్షిత అడవులను పరిశీలించారు, పవర్ ప్లాంట్ లో గల నేల యొక్క స్వభావాన్ని బట్టి మొక్కలను నాటాలని, నూతనంగా నిర్మిస్తున్న 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ స్థలాన్ని, సోలార్ ప్లాంట్ ను, ఫ్లోటింగ్ సోలార్ ను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో డీజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డీజీఎం (సివిల్) అజాజుల్ల ఖాన్, డీజీఎం (పర్యావరణం) వాసుదేవ మూర్తి, మేనేజర్ (ఫారెస్ట్) చంద్రమణి పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను ఆదుకోండి

- తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రమేష్

**కబురు న్యూస్ కోహెడ మే 6:**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల వ్యాప్తంగా రెండు రోజులుగా గాలి దూమరం – అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను, ఇండ్లు దెబ్బతిన్న కుటుంబాలను ఆదుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ క్షేత్రాల వద్ద ట్రాక్టర్ తదితర ఆస్తి నష్టం సంభవించిన బాధితులను ఆదుకోవాలని ఆ వినతి పత్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ కోరారు. గత రెండు రోజుల క్రితం కురిసిన ఈదర గాలులతో కూడిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర నష్టం సంభవించిందని ఆయన ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లోని రైతులు పంట ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల వద్ద విక్రయానికి ఉంచారని చాలామందికి తూకం కాకపోవడంతో ఆరబోసిన ధాన్యం కుప్పలపై కప్పిన కవర్లు కొట్టుకపోయి వర్షానికి ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని కోరారు. అలాగే భారీ




ఈదురగాలులకు చెట్లు కూలి ఇండ్లు ఇతర వస్తువులు ధ్వంసం అయ్యాయని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అందులో పేర్కొన్నారు. మండలంలోని ధర్మసాగర్ పల్లికి చెందిన యువ రైతు నెల్లి ధర్మేంద్ర వ్యవసాయ పనులకు అప్పుసప్పు చేసుకొని తీసుకొన్న ట్రాక్టర్ వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న సమయంలో గాలిదుమారం తో చెట్లు దొడ్డి కరెంట్ స్తంభాలు విరిగిపడి ట్రాక్టర్ ధ్వంసమై నష్టం కలిగించిందని అందులో పేర్కొన్నారు. నష్టపోయిన రైతును ఆదుకోవాలని కార్యాలయం ఇన్చార్జి డిప్యూటి తహిసిల్దార్ దేవేంద్ర కు వినతిపత్రం అందజేసి ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హెచ్ సి ఏ సమ్మర్ క్రికెట్ క్యాంప్ మే 8 నుండి జిల్లా కేంద్రంలో ప్రారంభం,



- బి అజయ్ సారధి రెడ్డి

**కబురు న్యూస్ మహబూబాబాద్ జిల్లా మే 6:**
మహబూబాబాద్ జిల్లా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్ సి ఏ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ డబ్ల్యు డి సి ఏ సహకారంతో మే 8 సాయంత్రం 4 గంటలకు కంకర బోర్డ్ లోని కృష్ణవేణి కిడ్స్ స్కూల్ ప్రక్కనగల క్రికెట్ కోచింగ్ క్యాంప్ కేంద్రంలో ప్రారంభమవుతుందని మహబూబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి అండర్ 14 అండర్ 16 అండర్ 19 వయస్సు ఏజ్ గ్రూపులకు సంబంధించిన క్రికెట్ క్రీడాకారులు ఈ క్యాంపులో పాల్గొనుటకు అర్హులు వీరందరూ హెచ్సీఏ మే 2 నుండి వాచి భారత నిజాలు కూడా మే 5 వరకు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు హెచ్ సి ఏ అవకాశం కల్పించినది హెచ్సీఏ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నవారు మాత్రమే పాల్గొనవలెను వివరాలకు ప్రధాన కోచ్ మెతుకు కుమార్ సహాయ కోచ్ తోట వినయ్ లను సంప్రదించగలరని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారథి రెడ్డి మరియు అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్ మెతుకు కుమార్ తోట వినయ్ రావుల నవీన్ రెడ్డి క్రీడాకారులు అనిర్వేశ్ ధర్మచరణ్ రెడ్డి జయనీల్ హర్ష తదితరులు పాల్గొన్నారు..సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9866479666.9885267524

## స్థాయికి తగని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు

**కబురు న్యూస్ మహాబూబాబాద్ జిల్లా న్యూస్ మే 6:**
మహాబూబాబాద్ జిల్లా ఉద్యోగులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తన హోదాకు తగవని, అవగాహనా రాహిత్యంతో అర్థరహితంగా ఉన్నాయని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అన్నారు. స్థానిక బాలికొన్నత పాఠశాలలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించమని రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉండే ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని కోరడం సహజమని అయితే పరిష్కరించాలి లేదంటే సానుకూలంగా స్పందించి చర్చించాలని అంతే కాని అసహనంతో మాట్లాడడం సరికాదని అన్నారు. ఏ సంక్షేమ పథకాన్ని ఆపి మీకు ఇవ్వమంటారో చెప్పండని ఉద్యోగులను ప్రశ్నించడం ఆయన అవగాహన రాహిత్యాన్ని సూచిస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా మొదట ప్రజల్లో భాగమనే అవగాహన లేకుండా ఉద్యోగులను, ప్రజలను వేరు చేసి మాట్లాడారని, ఉద్యోగుల మీద ప్రజల్లో శత్రుపూరిత వైఖరిని ఏర్పాటు చేసేలా చేసిన వ్యాఖ్యలను వెనక్కి



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయమని ఉద్యోగులు అడుగుతున్నారు తప్ప గొంతెమ్మ కోర్కెలు, కొత్త డిమాండ్లు ఏం లేవని అన్నారు. ఇచ్చిన వాగ్ధానాలు ఆరు నెలల్లో అమలు చేస్తామని హామీనిచ్చి సంవత్సరంన్నర గడిచినా ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పకుండా ప్రతిపక్షాల ఉచ్చులో ఉద్యోగులు పడొద్దని రాజకీయం చేయడం సమంజసం కాదని అన్నారు. ఉద్యోగుల పైకి ప్రజలను ఉసిగొల్పి తాత్కాలికంగా జాప్యం చేయవచ్చేమో కానీ ఐక్యతను దెబ్బతీయలేరని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు సిహెచ్. శ్రీనివాస్ దార్ల. సునీల్, రమేష్, విష్ణు వీరేందర్ లక్ష్మ

## అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**కబురు న్యూస్ జైపూర్ మే 6:**
జైపూర్ మండలం లోని కాన్కుర్ శివారులో నీలగిరి ప్లాంటేషన్లలో ఉపాధిహామీ పనులుచేస్తున్న కూలీలకు మంగళవారం మజ్జిగ ను పంపిణీ చేశారు. తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ )దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఇక్కడి నీలగిరి ప్లాంటేషన్ లలో మట్టి తేమ సంరక్షణ పనులు చేస్తున్న కూలీలకు సామజిక సేవ కింద ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, గ్రామ కార్యదర్శి ఉపేందర్, ఫీల్డ్ సూపర్ వైసర్ లు రాజేష్, శ్రీనివాస్, వాచర్ లు శంకర్, సాయికిరణ్, ఓదెలు, రాకేష్, సిబ్బంది షాహిద్, సంజీవ్ లు పాల్గొన్నారు ?

## అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వీధి సౌర కాంతి సామాగ్రి పంపిణీ

**కబురు న్యూస్ జైపూర్ మే 6:**
జైపూర్ మండలం లోని కాన్కుర్ గ్రామంలో తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) ఆధ్వర్యంలో మంగళవారం వీధి సౌర కాంతి సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కార్పొరేట్ సామాజిక భాద్యత (సి. ఎస్. ఆర్ ) కింద ముప్పై ఆరు వేల విలువ చేసే వీధి సౌర కాంతి సామాగ్రి ని డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి చేతుల మీదుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ కు అందజేశారు. ఈ సందర్బంగా శ్రీశ్రావణి మాట్లాడుతూ జైపూర్ మండలంలోని కాన్కుర్, ముదికుంట అటవీ ప్రాంతాల్లో టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో నీలగిరి ప్లాంటేషన్ లను పెంచుతూ పర్యావరణ పరిరక్షణ తో పాటు స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. గ్రామాలకు తమ వంతు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో సి. ఎస్. ఆర్ కింద టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.




ఈ కార్యక్రమం లో టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, ఫీల్డ్ సూపర్ వైసర్ లు రాజేష్, శ్రీనివాస్, వాచర్ లు శంకర్, సాయికిరణ్, ఓదెలు, రాకేష్, సిబ్బంది షాహిద్, సంజీవ్ లు పాల్గొన్నారు

## రాజోలు ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం



**కబురు న్యూస్ మహాబూబబాద్ జిల్లా మే 6:**
మహాబూబబాద్ జిల్లా కొరవి మండలం రాజోలు గ్రామం ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలతో వేసవి సెలవులలో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా ఈరోజు నుండి ఈ నెల 20వ తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు గేమ్స్, యోగ, డ్రాయింగ్, డాన్స్, మెడిటేషన్, మోరల్ వాల్యూస్, కమ్యూనికేషన్, ఇంగ్లీష్ గ్రామర్, తెలుగు గ్రామర్ తదితర విషయాలు నేర్పించడం జరుగుతుందనీ అన్నారు. కావున పరిసర విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్, మోహన్, సురేష్, వసంత, ప్రభాకర్, పిడి కాశీనాథ్ మరియు స్టేషన్ గుండ్రాతిమడుగు రాఘవేందర్ గ్రామ పెద్దలు రాచగొల్ల సత్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశానికి త్యాగాలు చేసిన కుటుంబం సోనియా గాంధీ కుటుంబం.. మైనంపల్లి

- రాబోయే 25 ఏళ్ల వరకూ కాంగ్రెస్ పరిపాలనే....
- ఏఐసీసీ ఇన్చార్జ్ కేరళ శాసనసభ్యులు విశ్వనాథ్
- కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలి..
- మైనంపల్లి ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ భారీ ర్యాలీ
- బిజెపి రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుంది ..డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కిక్కిరిసిన అల్వాల్ విబిఆర్ గార్డెన్.







**కబురు న్యూస్, (మల్కాజ్గిరి), మే 5:**
దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తిప్పి కొట్టాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐసిసి ఇన్చార్జ్ కేరళ శాసనసభ్యులు విశ్వనాథ్ పేర్కొన్నారు . సోమవారం వివిఆర్ గార్డెన్ ఓల్డ్ అల్వాల్లో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన మేడ్చల్ మల్కాజిరి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇన్చార్జ్ విశ్వనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా అల్వాల్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి ఓల్డ్ ఆల్వాల్ వి బి ఆర్ గార్డెన్ సభాస్థలి వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఐసీసీ ఇంచార్జ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ, దేశంలో కులగనన కోసం పట్టుబట్టి పాదయాత్ర నిర్వహించిన సంగతి అందరికీ తెలుసు అని చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు కుల గణన జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయించి ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపిన సంగతి అందరికీ తెలుసని వివరించారు. రాహుల్ గాంధీ డిమాండ్ మేరకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి భారతదేశం మొత్తంగా కుల గనులు జరపాలని నిర్ణయం తీసుకోవడంలో రాహుల్ గాంధీకి ఘనత దక్కుతుందని పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ 500 కి, ఉచిత విద్యుత్, దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన వివరించారు. ప్రధానంగా ప్రస్తుత తరుణంలో హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు వచ్చిన, లోకల్ బాడీ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు గెలుస్తారని రాబోయే 25 సంవత్సరాల వరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ రక్షణలో భాగంగా జై బాపు, జై సంవిధాన్ జై భీమ్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలైన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఇన్కమ్ టాక్స్ అధికారులు భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థలు గా పని చేయటం పట్ల విశ్వనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ రక్షణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు.

- రాజ్యాంగ పరిరక్షణ కోసం జూడో యాత్ర చేపట్టి న మహాత్ములు రాహుల్ గాంధీ.. మైనంపల్లి

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు ప్రచారం చేయవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని మల్కాజిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఏర్పడితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమిని ఇస్తామని
ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తామని, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని హామీ ఇచ్చిన ఒక్కటి నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రతి రైతుకు రెండు లక్షల లోపు రుణాలను 29 వేల కోట్లతో మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది అని పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వం అంచలంచలుగా ప్రభుత్వ ఉద్యోగాలన్నీ 60 వేల ఉద్యోగుల వరకు భర్తీ చేస్తామని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పనిని కార్యకర్తలు ప్రజలకు తెలియ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ హరీష్ రావు, కేటీఆర్ లు కేవలం సోషల్ మీడియాకు నెలకు 9 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రచారాలు సాగిస్తున్నారని మనం కూడా వాటిని తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.
ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి తెలియజేయాలని గత నెల రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని దానికి సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కోసం మల్కాజిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు విశిష్ట కృషి చేశారని కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్ లను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలని, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్ సుధీర్ రెడ్డి, ఇన్చార్జులు పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ నర్సారెడ్డి లు కార్యకర్తలకు స్పష్టం చేశారుసమావేశానికి మేడ్చల్ మల్కాజిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా . సమావేశానికి అల్వాల్ సీనియర్ నాయకుడు ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి వందన సమర్పణ చేశారు.కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, కూనశ్రీశైలం గౌడ్, శివ చరణ్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, బండి రమేష్, కొలను హనుమంత రెడ్డి, శోభారాణి దుర్గం భాస్కర్, పారిజాతం శోభా నాయుడు ఉస్మాషకీరా, లక్ష్మక్క, తోట లక్ష్మి కాంత్ రెడ్డి , స్థానిక నాయకులు చంద్రశేఖర్ కృష్ణ గౌడ్ అశోక్ రెడ్డి వీనస్ మేరీ సురేందర్ రెడ్డి సంతోష్ రెడ్డి నాగేశ్వరరావు బలవంత రెడ్డి సంజీవ్ కుమార్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ కౌన్సిలర్లు నాయకులు మల్కాజ్గరి, ఉప్పల్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరిపై... శ్రీ రేణుకా మాత ఆశీస్సులు ఉండాలి



- గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుంది -

**కబురు న్యూస్,గజ్వేల్ స్టేట్ మే6:**
ప్రతి ఒక్కరిపై శ్రీ రేణుకా మాత అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్టా మహెూత్సవాల్లో భాగంగా గౌడ సంఘం ఆహ్వానం మేరకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరం కాగా, గ్రామదేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని స్పష్టం చేశారు. పండగ పర్వదినాలలో గ్రామీణ ప్రాంత ఆలయాల వద్ద ఆధ్యాత్మిక భావన వెల్లువిరుస్తుందని, పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని తెలిపారు. కాగా ఆలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ముఖ్యంగా గజ్వేల్ ప్రాంతం పుణ్యక్షేత్రాలకు ప్రసిద్ధిగా నిలిచిందని వివరించారు. కాగా మొదటగా స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు.

## యమునా పాఠక్ కు భారత సనాతన సమ్మాన్.అవార్డు ప్రధానోత్సవం

- యూపీ డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అత్యుత్తమ అవార్డు ప్రధానం..
- విశ్వహిందూరక్ష పరిషత్ జాతీయ మహిళా అధ్యక్షురాలు యమునాపాఠక్ కు ప్రశంసల జల్లు

**కబురు న్యూస్,ఉత్తరప్రదేశ్ స్టేట్ మే6:**
ఇందిరా గాంధీ ప్రతిష్టన్ ప్రాంగణంలో, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో మహానగరంలో నిర్వహించిన విశ్వహిందూ రక్షా పరిషత్ (VHRP)అంతర్జాతీయ ప్రతినిధి మహా సమ్మేళనంలో భాగంగా విశ్వహిందూ రక్షా పరిషత్, (VHRP)జాతీయ మహిళా అధ్యక్షురాలు యమున పాఠక్ కు ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ చేతుల మీదుగా "భారత్ గౌరవ సనాతన సమ్మాన్" అవార్డ్ ప్రధానోత్సవం జరిగింది.సుదీర్ఘ కాలం పాటు జీర్ణావస్థలో ఉన్న అనేక ఆలయాలను వెలికి తీయడంతో పాటు వాటికి పునర్ వైభవం తెచ్చే ప్రయత్నంలో భాగంగా అనేక



సాహసోపేతమైన కార్యక్రమాలను "మన గుడి- మన బలం" నినాదంతో , జాగో రే జాగో లాంటిఅనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు హిందూ బంధువులను చైతన్య పరుస్తున్నందుకు గాను ఈ అవార్డు యమునా పాఠక్ కు ఇవ్వడం జరిగిందని అంతర్జాతీయ విశ్వహిందూ రక్ష పరిషత్ అధ్యక్షులు గోపాల్ రాయ్ చెప్పారు.ఉత్తర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ హిందువులందరినీ ఒకే తాటి మీదికి తేవడంలో వి.హెచ్. ఆర్.పి . (VHRP) కృషి అభినందనీయమని వారు ప్రసంగించారు.అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు గోపాల్ రాయ్ మాట్లాడుతూ తొందరలో హిందువులకు ఆసరాగా నిలబడేందుకు సనాతని హెల్ప్ లైన్ నెంబర్ మొదలు పెడతామని వెల్లడించారు.హిందూ రాష్ట్రం సాధించేవరకు తమ ప్రయత్నం ఆగేది లేదని స్పష్టం చేశారు. తక్కువ సంఖ్యలో ఉన్న హిందువులు ఉన్న ప్రదేశాలలో వీహెచ్.ఆర్.పి (VHRP)వారికి బాసటగా నిలుస్తుందని తెలియజేశారు.పశ్చిమ బెంగాల్లోని ముర్షిదాబాదులో జరిగిన ఘటనకు స్పందిస్తూ పశ్చిమబెంగాల్లో సనాతన యాత్ర మొదలు పెడతామని చెప్పగా అటు కాశ్మీర్ వరకు దేశమంతటా ఈ యాత్ర కొనసాగుతుందని చెప్పారు.సనాతన ధర్మ పరిరక్షణలో ఎవరైతే నిమగ్నమయి ధర్మాన్ని ఆచరిస్తూ వ్యవహరిస్తూ కాపాడుతారో అలాంటి వారికి ప్రతి ఏటా భారత్ సనాతన గౌరవం సన్మానం చేయడం జరుగుతుందని అన్నారు.

## ఆటో కోసం కన్న కొడుకును అమ్మేసిన కసాయి తలి

**కబురు న్యూస్, కామారెడ్డి జిల్ మే6:**
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బూస లావణ్య అనే మహిళకు నర్సింలు అనే వ్యక్తితో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది, వీరికి ఇద్దరు పిల్లలు (ఒక బాబు, పాప) ఉన్నారు కొంత కాలం క్రితం నర్సింలు అనారోగ్యంతో మృతి చెందగా, లావణ్య బట్టల దుకాణంలో పనిచేస్తూ




పిల్లలను పోషిస్తుంది ఈ క్రమంలో లింగంపేట మండలం పర్మళ్ళ గ్రామానికి చెందిన చాకలి సాయిలతో లావణ్యకు వివాహేతర సంబంధం ఏర్పడింది, ఈ విషయం తెలిసి సాయిలు భార్య అతన్ని వదిలేసి వెళ్ళడంతో కామారెడ్డిలో కూలి పనిచేస్తూ లావణ్యతో సహజీవనం చేస్తున్నాడు వీరికి ఆదాయం సరిపోవట్లేదని ఉపాధి కోసం ఆటో కొందామని, ఇందుకు లావణ్య కొడుకు నిఖిల్ (5)ను విక్రయించేందుకు సిద్ధం అయ్యి, పర్మళ్ళ గ్రామానికి చెందిన నసీమా అనే మహిళకు రూ.50 వేలకు బాలుడిని అమ్మేశారు నసీమా బాలుడిని తన చెల్లి షహీదాకు ఇవ్వగా, షహీదా ఆ బాలుడిని రూ.1 లక్షకి శేఖర్ అనే వ్యక్తికి విక్రయించింది ఈ విషయం తెలుసుకున్న చైల్డ్ వెల్ఫేర్ అధికారుల ఫిర్యాదు మేరకు, బాలుడిని బాల సంరక్షణ కేంద్రానికి తరలించి లావణ్య, సాయిలు, నసీమా, షహీదా, శేఖర్ లపై కేసు నమోదు చేసిన పోలీసులు

## వాట్సప్ వీడియో కాల్ వైద్యం వికటించి.. గర్భంలోనే కవలల మృతి

- ఆసుపత్రిని సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు.

**కబురు న్యూస్, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మే6:**
పెళ్లైన ఏడేళ్ల తర్వాత సంతానం కలగబోతోందని ఆనందపడ్డ ఆ తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చిన వాట్సప్ వైద్యం ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి వైద్యం చేయాలని నర్సుకు మరెక్కడో ఉన్న వైద్యురాలు వాట్సప్ వీడియో కాల్ ద్వారా సూచించడంతో వికటించిన వైద్యం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘటన ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్, కీర్తిలకు ఏడేళ్ల



కిందట వివాహం జరిగినా.. సంతానం కలగక పోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్ అనూషారెడ్డి దగ్గర వైద్యం చేయించుకున్న దంపతులు ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి నొప్పులు రావడంతో అదే ఆసుపత్రికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు ఆ సమయంలో వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో.. డాక్టర్ వాట్సప్ వీడియో కాల్ ద్వారా చేసిన సూచనల మేరకు గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి చికిత్స చేసిన నర్సు దీంతో వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి అనంతరం చికిత్సకు రూ.30 వేలు చెల్లించాలని బాధితులను డిమాండ్ చేసిన ఆసుపత్రి యాజమాన్యం మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మృతి చెందారు.. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు అంటూ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగిన బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు ఇప్పటికే సంతానం కోసం రూ. 15 లక్షల వరకు ఖర్చు చేశామని.. కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన దీంతో ఆసుపత్రికి వచ్చి వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు

## ప్రముఖ సింగర్ పవన్ దీప్ కు ఘోర రోడ్డు ప్రమాదం?

**కబురు న్యూస్, హైదరాబాద్ మే 06 :**
.ఇండియన్ ఐడల్-12 విన్నర్ పవన్ దీప్ రాజన్ కు భారీ యాక్సిడెంట్ కు గురయ్యాడు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరాడు. మూడేళ్ల క్రితం తన మధురమైన పాటలతో ఇండియన్ ఐడల్-12 విన్నర్ గా నిలిచాడు. ఉత్తరాఖండ్ కు చెందిన ఈ పవన్ దీప్ రాజన్.. ఈ రోజు తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో తన కారులో నేషనల్ హైవే-9పై ప్రయాణించాడు. ఆ టైమ్ లో తన ముందు వెళ్తున్న



ట్రక్కును ఢీకొట్టడంతో కారు నుజ్జయిపోయింది. ఇందులో ఉన్న పవన్ దీప్ కు తీవ్ర గాయాలు అయ్యా యి. అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. వెంటనే అతన్ని స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. అయితే గాయాలు ఎక్కువగా ఉండటంతో అతన్ని వెంటనే నోయిడా లోని ఫోర్టిస్ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం అచేతన స్థితిలో ఉన్న పవన్ దీప్ కు డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. అతని బాడీలో చాలా చోట్ల ఫ్యాక్చర్ అయినట్టు డాక్టర్లు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. అతను త్వరగా కోలుకోవా లంటూ కామెంట్లు పెడుతున్నారు అతని అభిమానులు.

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY RNI APTEL/1999/00110




## కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్

కబురు సినిమా మే 06:
జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.

# క్యాథరిన్ థ్రెస్రాకు బంపర్ ఆఫర్

కబురు సినిమా మే 06:
టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది..మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఒకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండడోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది..ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.





## తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్

కబురు సినిమా మే 06:
ప్రేమ పెళ్లి చేసుకున్న మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడియా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా -అల్లు కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ జంట త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా వరుణ్ తేజ్, లావణ్య అఫీషియల్ గా ప్రకటించేసారు. ఒక బ్యూటిఫుల్ పిక్ ని షేర్ చేసుకొని తాము అతి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నట్టుగా రివీల్ చేశారు. వరుణ్ కూడా 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను' అని క్యాప్షన్ పెట్టేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా సినీ ప్రముఖులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మొత్తనికి వరుణ్ తండ్రి కాబోతున్నాడు. మెగా ఫ్యామిలి లోకి మరో వారసుడు రాబోతున్నారు. మొన్నటి వరకు వైరల్ అవుతున్న ఈ వార్త కన్ఫర్మ్ అయ్యింది.

## పోరాటంతో ప్రారంభం..



కబురు సినిమా మే 06:
కథానాయకుడు నాని ప్రస్తుతం 'హిట్: ది థర్డ్ కేస్' చిత్రంతో థియేటర్లలో సందడి చేస్తున్నారు. త్వరలోనే 'ది ప్యారడైజ్' కోసం రంగంలోకి దిగనున్నారు. 'దసరా' విజయం తర్వాత శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించనున్న చిత్రమిది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా కోసం నాని మే 18న సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు సమాచారం. దీనికోసం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే 1980ల వాతావరణాన్ని తలపించే ఓ భారీ సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది. అందులోనే ఓ భారీ పోరాట ఘట్టంతో నానిపై చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కోసం పోరాడే ఓ జాతి కథతో రా రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ముస్తాబు కానుంది. నాని ఇందులో మునుపెన్నడూ చూడని విధంగా విభిన్నమైన గెటప్‌తో.. శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు.

## ఆ వార్తలో నిజం లేదు.. ఇంకెప్పుడూ దాని గురించి మాట్లాడను: సమంత



కబురు సినిమా మే 06:
నటిగా తనని తాను నిరూపించుకున్న సమంత .. నిర్మాతగా అదృష్టం పరీక్షించుకోనున్నారు. తన నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'లో రూపొందిన తొలి సినిమా 'శుభం'. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం తదితరులు ప్రధాన పాత్రల్లో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. ఈ హారర్ కామెడీ మూవీ ఈ నెల 9న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా సమంత.. మీడియాతో ముచ్చటించారు.ఇకపై వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడకూడదని నిర్ణయించుకున్నట్టు సమంత తెలిపారు. ఓ యువకుడు తనకు గుడి కట్టాడన్న విషయం తెలిసిందన్న ఆమె.. అభిమానుల ప్రేమను స్వీకరిస్తానని, అలాంటి వాటిని ప్రోత్సహించనని పేర్కొన్నారు. అల్లు అర్జున్- అట్లీ కాంబినేషన్ మూవీ గురించి మాట్లాడుతూ.. "నేను ఆ సినిమాలో నటిస్తున్నానంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదు. దర్శకుడు అట్లీ నాకు స్నేహితుడు. భవిష్యత్తులో అవకాశం ఉంటే అతడి చిత్రాల్లో నటిస్తా" అని అన్నారు."శుభం' సినిమాని 8 నెలల్లో పూర్తి చేశాం. కొత్త కథలు చెప్పాలి. కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్నది 'ట్రాలాలా' ముఖ్య ఉద్దేశం. నటిగా స్టార్‌డమ్ వచ్చినా.. చిత్ర పరిశ్రమ కోసం ఏదో చేయాలనే ఆలోచన వెంటాడేది. అందుకే కాస్త విరామం తీసుకుని.. నిర్మాత కావాలని ఫిక్స్ అయ్యా. నా నిర్మాణ సంస్థలో రూపొందిన తొలి సినిమాలో నేను నటించకూడదని నిర్ణయించుకున్నా. కానీ, అతిథి పాత్ర కోసం ఎవరినీ అడగలేక నేనే నటించా. 'శుభం' టీమ్‌ని చూస్తుంటే నాకు 'ఏమాయ చేసావె' రోజులు గుర్తొచ్చాయి. నటిగా నా తదుపరి సినిమా 'మా ఇంటి బంగారం' త్వరలో ప్రారంభమవుతుంది" అని తెలిపారు.



## అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్

కబురు సినిమా మే 06:
అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తేరపై జబర్దస్త్ షో ద్యారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరీయర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ క్లారిటీగా ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చింది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com